తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి

పెద్దపల్లి | జగిత్యాల

మంగళవారం 16 జూన్ 2026 | పేజీలు : 8





## నూతన బైపాస్ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన విప్

### ○ పెద్దపల్లి ఎమ్మెల్యే సిహెచ్ విజయ రమణారావు

**పెద్దపల్లి,జూన్ 15(జనంసాక్షి) :** పెద్దపల్లి నియోజకవర్గానికి మణిహారం బైపాస్ రోడ్డు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే సిహెచ్ విజయ రమణారావులి పెద్దపల్లి నియోజకవర్గ ప్రజల చిరకాల కోరిక అయినటువంటి బైపాస్ రోడ్డు పనులను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గ మణిహారం అయినటువంటి బైపాస్ రోడ్డు పనులు మొదలు కావడం జరిగిందని ఇందుకు సహకరిస్తున్న రైతు సోదరులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు .12 కిలో మీటర్ల మేర పనులు మొదలుకావడం జరిగిందనీ కొంత మేర కెనాల్ ఉండడం వల్ల పనులు జాప్యం కావడం జరుగుతుందని త్వరలోనే అట్టి పనులు పూర్తిచేసి వీలైనంత తొందరలో బైపాస్ అందుబాటులోకి తేవడం జరుగుతుందని ఇంకా ఏమైనా పనులు పెండింగ్ ఉన్నట్లయితే జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశాల మేరకు స్థానిక రెవిన్యూ డివిజన్ అధికారి గంగయ్య మరియు ఆర్ ఒ బి అధికారుల పర్యవేక్షణలో పనులు పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య,మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, రెవిన్యూ డివిజన్ అధికారి గంగయ్య,సీఐ ప్రవీణ్ కుమార్,ఎస్ ఐ శ్వేత,ఆర్ అండ్ బి అధికారులు కౌన్సిలర్లు,సర్పంచులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నేషనల్ టాలెంట్ హంట్ పోస్టర్ ఆవిష్కరించిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు

**పెద్దపల్లి,జూన్ 15(జనంసాక్షి) :** ఏఐసీసీ, టీపీసీసీ మీడియా కమ్యూనికేషన్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నేషనల్ టాలెంట్ హంట్ పోస్టర్‌ను రాష్ట్ర ఐటీ,




మిగతా 9లో

## భిక్కనూరు సొసైటీలో

## యూరియా కొరత ఆగ్రహించిన రైతు

**భిక్కనూరు జూన్ 15 (జనంసాక్షి):** భిక్కనూరు మండల కేంద్రంలో గల సింగిల్ విండో సొసైటీలో సుమారు 500 యూరియా బస్తాలు అందుబాటులో



ఉండగా,రైతులు సోమవారం మధ్యాహ్నం ఆన్లైన్ బుకింగ్ చేసుకోగా ఐదు నిమిషాల్లోనే స్టాక్ లేదంటూ ఆన్లైన్లో చూపించడం వల్ల స్థానిక రైతు బచ్చగారి సిద్ధరాములు ఆవేదనకు గురై ఆవేదన వ్యక్తం చేశారు.సదరు రైతుకు సుమారు ఐదు ఎకరాల భూమి ఉన్న ఆన్లైన్ బుకింగ్ లో ఒక్కబస్తా కూడా దొరకకపోవడంతో తీవ్ర ఆవేదనకు గురై ఆగ్రహించారు, రైతు సాగు భూమికి సరిపడా యూరియాను తక్షణమే అందుబాటులో ఉంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, రైతులకు ఆన్లైన్ బుకింగ్ పై అవగాహన లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఈసందర్భంగా గుర్తు చేశారు, తక్షణమే ఆన్లైన్ యాప్ విధానాన్ని రద్దుచేసి పాత విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు,పంట సాగుకు ప్రాణదారణమైన యూరియా కోసం ఎదురుచూస్తున్న రైతులకు మళ్ళీ నిరాశే ఎదురైంది అని రైతు అగ్రహారం చెందాడు,ఆన్లైన్ యాప్ పేరిట అన్నదాతలను ఆగం చేస్తే రైతులతో కలిసి ఆందోళనలకు దిగుతామని హెచ్చరించారు.

## ప్రజల వినతులు స్వీకరించిన జిల్లా పాలనాధికారి

**కామారెడ్డి ప్రతినిధి జూన్ 15(జనం సాక్షి)**

జిల్లా కేంద్ర కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావినతి కార్యక్రమంలో జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ పాల్గొని ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు.

ఈ సందర్భంగా మొత్తం 93 వినతిపత్రాలు అందాయి. భూమి సమస్యలు, సంక్షేమ పథకాలు, వృద్ధాప్య భృతులు, ఉపాధి, గృహాలు, ఆదాయ శాఖతో పాటు ఇతర శాఖలకు సంబంధించిన సమస్యలను ప్రజలు వినతుల రూపంలో సమర్పించారు.అందిన ప్రతి వినతిపత్రాన్ని సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా పాలనాధికారి అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా పాలనాధికారులు విక్టర్, గిరి, జిల్లా పరిషత్ ప్రధాన కార్యనిర్వహణాధికారి చందర్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచొద్దు :కలెక్టర్ చిత్రా మిశ్రా

**కరీంనగర్ బ్యూరో, జూన్ 15 (జనంసాక్షి) :** ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరం పరిష్కరించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా వివిధ శాఖల అధికారులను ఆదేశించి, సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించారు. అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే (స్థానిక సంస్థలు), అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి, డీఆర్ఓ స్వామి , ఆర్డీవో షర్మిల, కలెక్టరేట్ ఏవో సుధాకర్ రెడ్డి తో కలిసి ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులు స్వీకరించారు. ప్రజావాణి కి మొత్తం 256 దరఖాస్తులు రాగా అత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు 142, కరీంనగర్ నగరపాలిక సంస్థకు 60 వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఇప్పటికే వ్యవసాయ శాఖ, విద్యా శాఖల అధికారులతో మొదటి విడత రివ్యూ మీటింగ్ నిర్వహించామన్నారు. బుధవారం నిర్వహించే రెండో విడత



మీటింగ్ కి నివేదికలతో హాజరుకావాలని సూచించారు. మంగళవారం జడ్పీ కార్యాలయంలో డీపీఓ, డీఆర్డీఓ అధికారులతో సమావేశం ఉంటుందని పేర్కొన్నారు. పెండింగ్ కోర్టు కేసులు, దరఖాస్తులు, పెండింగ్ ఫైల్స్ క్లియర్ చేయాలని ఆయ శాఖల అధికారులను ఆదేశించారు. ఈవారం యాక్షన్ ప్లాన్, తనిఖీ రిపోర్టులను శుక్రవారం సాయంత్రం లోగా సమర్పించాలని జిల్లా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అంతకుముందు అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... శాఖల వారీగా రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలని పేర్కొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమమే ఐజేయు ధ్యేయం

## యూనియన్ సభ్యులందరికీ ఇన్సూరెన్స్ పాలసీ

### టి యు డబ్ల్యూ జే ఐజేయు అధ్యక్ష కార్యదర్శులు డా బూరం సంజీవ్ మహమ్మద్ అజీమ్




**మెట్ పల్లి, జూన్ 15 (జనం సాక్షి )** టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ యూనియన్ సభ్యులందరికీ ఇన్సూరెన్స్ పాలసీ చేయుంచడం జరిగిందని టీ యు డబ్ల్యూ జే ఐజేయు మెట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు డా బూరం సంజీవ్, మహమ్మద్ అజీమ్ అన్నారు.సోమవారం రోజున మెట్ పల్లి ప్రెస్ క్లబ్ జర్నలిస్టులందరికీ ఇన్సూరెన్స్ పాలసీ చేయించిన సందర్భంగా అధ్యక కార్యదర్శులు డా బూరం సంజీవ్, మహమ్మద్ అజీమ్ లు మాట్లాడుతూ జర్నలిస్టుల వృత్తిపరమైన ఒత్తిడి కారణంగా అనారోగ్యానికి గురవడమే కాకుండా కొంతమంది జర్నలిస్టులు మృతి చెందిన సంఘటనలు కూడా ఇటీవల చోటు చేసుకున్నాయన్నారు. ఈ నేపథ్యంలో జర్నలిస్టులు, వారి కుటుంబాల కోసం ఆరోగ్య భీమా, జీవిత బీమా సౌకర్యం కల్పించే అంశాన్ని ప్రథమ ప్రాధాన్యతగా గుర్తించి ఆ దిశగా ఐజేయు సభ్యులందరికీ ఇన్సూరెన్స్ పాలసీ చేయించమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జంగం విజయ్, అఫ్రోజ్, జిల్లా కార్యవర్గ సభ్యులు సాజిద్ పాషా, బాసెట్టి హరీష్, గౌరవ సలహాదారులు దాసం కిషన్, క్యాషియర్ మక్సూద్, జాయింట్ సెక్రెటరీ పుంద్ర శశికాంత్ రెడ్డి, పింజర్ శివ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయుద్దీన్, కార్యవర్గ సభ్యులు పొనగాని మహేందర్, కుర్ర రాజేందర్,రఫీ ఉల్లా, సోహెల్, హైమద్, ముత్యాల రమేష్, బొల్లం రాజు, మాజీ అధ్యక్షుడు ఆగ సురేష్ సభ్యులు ఆదిల్ పాషా, రమణ, ఏసమేని గణేష్, శశి కుమారు, అమ్ముల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.




# హవన కార్యక్రమంలో పాల్గొనడం నా అదృష్టం

## రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కార వేణుగోపాల్ రావు

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జూన్ 15 (జనంసాక్షి)** వేములవాడ బ్రాహ్మణ నిత్యాన దాన సత్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రమ పారాయణ కృష్ణ యజుర్వేద హవన కార్యక్రమంలో పాల్గొనడం నా అదృష్టమని రాష్ట్ర ప్రభుత్వ సలహా వారు హర్కార వేణుగోపాలరావు అన్నారు.లోక కళ్యాణార్థం కొరకు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర బ్రాహ్మణ నిత్యాన్న సత్రం ఆధ్వర్యంలో జరుగుతున్న క్రమ పారాయణ కృష్ణ యజుర్వేద హోమ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కార వేణుగోపాల్ రావు,తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ పరిషత్ సమాఖ్య అధ్యక్షులు బసవరాజు శ్రీనివాస్, వేముల వాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లు హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మాట్లాడుతూ హవన కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని, సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతున్నా యన్నారు. బ్రాహ్మణ పరిషత్ అభివృద్ధి కొరకు రూ 25 కోట్లు మంజూరు చేశారని వివరించారు.వేద పండితులు ఎంతో నిష్టతో లోక కళ్యాణర్థం కొరకు ఇలాంటికార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అందర్నీ అభినందించారు.ఈ కార్యక్రమంలో కటకం మృత్యుంజయం, ప్రతాప రామకృష్ణ,బ్రాహ్మణ సంఘ నాయకులు,బ్రాహ్మణులు పాల్గొన్నారు.

# తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారుడికి ప్రభుత్వ అండ ఎప్పుడు

## 70 ఏళ్ల దివ్యాంగుడు మల్లారెడ్డి ఆవేదన..



**రాయికల్ జనంసాక్షి:** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమంలో చురుకుగా పాల్గొని యువత, విద్యార్థులు, ప్రజల్లో చైతన్యం కల్పించిన ఉద్యమకారుడు,రెండు సంవత్సరాల క్రితం కాలు కోల్పోయిన దివ్యాంగుడు మల్లారెడ్డి నేడు ప్రభుత్వ సహాయం కోసం ఎదురు చూస్తున్నారు. 70 సంవత్సరాల వయస్సు దాటినా, దివ్యాంగుడిగా జీవనం సాగిస్తున్నప్పటికీ ఆయనకు ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆర్థిక సహాయం లేదా పెన్షన్ అందకపోవడం స్థానికుల్లో చర్చనీయాంశంగా మారింది.తెలంగాణ ఉద్యమ సమయంలో రాయికల్ ప్రాంతంలో ఉద్యమాన్ని గ్రామస్థాయికి తీసుకెళ్లడంలో మల్లారెడ్డి కీలక పాత్ర పోషించినట్లు స్థానికులు గుర్తు చేస్తున్నారు. రాష్ట్ర సాధన కోసం అనేక కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను ఉద్యమం వైపు ఆకర్షించిన ఆయన, ప్రస్తుతం వృద్ధాప్యం మరియు దివ్యాంగత్వంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు మాట్లాడుతూ తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి గౌరవించాలని, ముఖ్యంగా మల్లారెడ్డికి తక్షణమే దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేసి ఆర్థిక భరోసా కల్పించాలని కోరుతున్నారు. ఉద్యమ సమయంలో సమాజం కోసం సేవలందించిన వ్యక్తి నేడు సహాయం కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి మల్లారెడ్డి పరిస్థితిని పరిశీలించి తగిన సహాయం అందించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని నిలబెట్టే క్రమంలో ఉద్యమకారుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.



# హమాలి యూనియన్ జిల్లా అధ్యక్షులు పిల్లి రవి యాదవ్

**వీణవంక జూన్ 15(జనం సాక్షి):** వీణవంక మండల కేంద్రంలో హమాలి కార్మికులకు ప్రత్యేక వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని,ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను హమాలి కార్మికులకు అందించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు అనుబంధ హమాలి యూనియన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సంత కాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా సిఐటియు హమాలి యూనియన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు పిల్లి రవి యాదవ్ మాట్లాడుతూ, హమాలి కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి,సామాజిక భద్రత, ఆరోగ్య, ప్రమాద బీమా,పెన్షన్ తదితర సంక్షేమ పథకాలను ప్రభుత్వం అందించాలని కోరారు. కార్యక్రమంలో హమాలి కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మద్దతు తెలియజేశారు.కార్మికుల హక్కుల సాధన కోసం పోరాటాలను మరింత విస్తృతం చేస్తామని. మంత్రి రవి,ఎల్లయ్య, రెడ్డి రాజుల రమేష్, శ్రీను, లక్ష్మణ్,యార రమేష్,హెచ్ సమ్మయ్య,నీలం రాజయ్య, నెల్లూరు రమేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# కుమారుడిని సర్కారు బడిలో చేర్పించిన సర్పంచ్..



**ముత్తారం జూన్ 15(జనంసాక్షి)** కార్పొరేట్ చదువుల కోసం పట్టణాలకు పరుగులు పెడుతున్న ప్రస్తుత తరుణంలో ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని భావించి స్థానిక మహిళా సర్పంచ్ తన కుమారుడిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు.పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలం మచ్చుపేట గ్రామ సర్పంచ్ చిలువేరీ జ్యోతి లక్ష్మణ్ కుమారుడు శ్రేయన్ష్ ను ప్రీ ప్రైమరీ ప్రభుత్వ పాఠశాలలో నర్సరీ లో చేర్పించారు.ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గుతుడడంతో ఇతరులకు అదర్శంగా ఉండేలా ఇటీవల నిర్వహించిన బడిబాటలో భాగంగా అందరికీ ఆదర్శంగా నిలిచేలా ఆమె తన కుమారుడిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు. మిగతా తల్లిదండ్రులు కూడా తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాల్సిందిగా కోరారు. సోమవారం పాఠశాలలో కుమారుడిని అడ్మిషన్లు తీసుకున్నారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అత్యంత అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, సరైన వసతులు ఉన్నాయన్నారు. తల్లిదండ్రులెవరూ ప్రైవేట్ స్కూళ్ల మోజులో పడి డబ్బులు వృథా చేసుకోవద్దని సూచించారు. బడీడు పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలని కోరారు.అంతేకాకుండా ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ఉపాధ్యాయులు మెరుగైన వసతులు విద్యార్థుల అభివృద్ధికి అవసరమైన అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి అందువల్ల ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలను ఆదరించాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శారద, శృజన తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలి

**మేడిపల్లి,(జనంసాక్షి):** ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహా రావు అన్నారు. మేడిపల్లి మండలం కట్లకుంట గ్రామంలో మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ ప్రారంభించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా దాదాపు 200 మొక్కలను ఆయన చేతుల మీదుగా బిఆర్ఎస్ యూత్ నాయకులతో కలిసి మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలని, మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణ బాధ్యత కూడా చేపట్టి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకులు గోపి, కమల్ గౌడ్ ను ఆయన అభినందించారు. వారి వెంటబిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా మహిళ నాయకురాలు పావని గౌడ్ మాట్లాడుతూ ధర్మాన్ని ఏ విధంగా కపాడిన వారు గొప్ప వాళ్ళు అవుతారో మొక్కలను కూడా నాటి వాటిని రక్షించిన వారు కూడా గొప్పవాళ్ళు అవుతారని ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు సుమలత -రంజిత్, అజిత్ రావు, మకిలి దాసు, గంగారెడ్డి, మేడిపల్లి ఫ్యాక్స్ చైర్మన్ మిట్టపల్లి రమేష్ రెడ్డి, నాయకులు పన్నాల రాజేశ్వర్ రెడ్డి, ఆదిరెడ్డి, అదే లక్ష్మి



రాజ్యం, బన్న రాజేందర్, కో-ఆప్షన్ సభ్యులు హైమద్, మహిళా నాయకులు స్రవంతి, ఉమ్మడి మేడిపల్లి మండల బి ఆర్ ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆక్సిడెంట్ కేసులో డ్రైవర్ కు సంవత్సరం

## జైలు శిక్ష 1000 రూపాయలు జరిమానా

**సుల్తానాబాద్,జూన్ 15(జనంసాక్షి) :**

2017 సంవత్సరం జనవరి 15 న మృతుడు ఎర్రం అమరేందర్ రెడ్డి వయస్సు 19 సంవత్సరాలు కాసులపల్లి గ్రామం పెద్దపల్లి మండలం అనునతడు దుబ్బపల్లి గ్రామం వద్ద రోడ్డు దాటుతుండగా నిందితుడు చిలుక సురేష్ కనుకుల గ్రామం, తన టవేరా వాహనాన్ని అతివేగంగా అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి మృతున్ని ఢీకొట్టడంతో మృతుడికి తీవ్ర గాయాలు కాగా చలిమెడ ఆనందరావు ఆసుపత్రి, కరీంనగర్ కి తీసుకెళ్లగా, అదే రోజు రాత్రి 8 గంటల సమయంలో మరణించారు.ఇట్టి విషయంలో అతడి తండ్రి ఎర్రం నారాయణరెడ్డి ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్ఐ బి జీవన్ నిందితునిపై కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం కోర్టు నందు చార్జిషీటు దాఖలు చేయగా, విచారణ అనంతరం సోమవారం సుల్తానాబాద్ మెజిస్ట్రేట్ దుర్గం గణేష్ నిందితునికి సంవత్సరం సాధారణ జైలు శిక్ష జైలు వెయ్యి రూపాయల జరిమానా విధించారు. జైలు శిక్ష పడడంలో ముఖ్యపాత్ర పోషించినటువంటి ఏపీపీ శ్యాంప్రసాద్ రావు నీ , కోర్టు కానిస్టేబుల్ దేవరాజులను పెద్దపల్లి ఏసీపి గజ్జి కృష్ణ అభినందించారు.

## బొగ్గు పరిశ్రమలలో పర్మినెంట్..

## కాంట్రాక్ట్ కార్మికుల ఐక్యతతో..

**- కేంద్ర..రాష్ట్ర ప్రభుత్వల కార్మిక వ్యతిరేక విధానాలపై ప్రతిఘటన..**

**- సీఐటీయూ అఖిలభారత అధ్యక్షులు సుదీప్‌దత్త..**



**గోదావరిఖని, జనంసాక్షి:**

ఆల్ ఇండియా కోల్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో మంద నరసింహారావు అధ్యక్షతన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు-బొగ్గు పరిశ్రమ-లేబర్ కోడ్స్-వేతన ఒప్పందాలు అనే అంశంపై గోదావరిఖని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో జరిగిన సెమినార్‌లో ముఖ్యఅతిథులుగా హాజరైన సిఐటియు అఖిలభారత అధ్యక్షులు సుదీప్‌దత్త మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలతో బొగ్గు పరిశ్రమలో పర్మనెంట్ కార్మికుల సంఖ్య తగ్గిపోతూ..కాంట్రాక్టు ఉద్యోగాలు పెరుగుతున్నాయన్నారు. పర్మనెంటు, కాంట్రాక్ట్ కార్మికులు ఒకే సంస్థలో పనిచేస్తున్నప్పటికీ జీతాలలో వ్యత్యాసం ఉండడం వల్ల ఐక్యత దెబ్బతినడంతో ప్రభుత్వ,యజమాన్యాలు అనుకున్న లక్ష్యాలను విజయవంతంగా పూర్తి చేస్తున్నారని పేర్కొన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలు కోల్ ఇండియా, సింగరేణి బొగ్గు బ్లాక్‌ల రక్షణ కోసం ఉద్యోగస్తుల వేతన ఒప్పందాలు, హక్కుల రక్షణ కోసం, పర్మనెంట్ కాంట్రాక్ట్ ఉద్యోగస్తులు కలిసి ఐక్యంగా పోరాడినప్పుడే, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వల విధానాలపై ప్రతిఘటన ఉద్యమాల ద్వారా విజయం సాధించవచ్చు అని అన్నారు.ఆల్ ఇండియా కోల్ వర్కర్స్ ఫెడరేషన్ అఖిలభారత ప్రధాన కార్యదర్శి, జేబీసీసీఐ సభ్యులు డి.డి.రామానందన్ మాట్లాడుతూ జూలై నుండి 12వ వేతన ఒప్పందం అమలు కావాల్సి ఉండని ఒప్పందం అమలు కోసం ఇప్పటివరకు జెబిసీసీఐ కమిటీని ఇప్పటివరకు ఏర్పాటు చేయలేదని. కలకత్తాలో జరిగిన జెసిసి సమావేశంలో యజమాన్యం లేబర్ కోడ్స్ అమలు కోసం ప్రయత్నించిందని ఆ ప్రయత్నాన్ని అన్ని కార్మిక సంఘాలు వ్యతిరేకించాయన్నారు.ఆ సమావేశంలోనే 12వ వేతన ఒప్పందం జెబిసిసిఐ కమిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశామన్నారు.కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన లేబర్ కోడ్స్‌కు అమలుకు ఉత్సాహం చూపుతున్నారు.కానీ మనకు వేతన ఒప్పందంపై యజమాన్యాలు సానుకూలత వ్యక్తం చేయడం లేదన్నారు. కోల్ పరిశ్రమలో లేబర్ కోడ్స్ అమలు చేస్తే 12వ వేతన ఒప్పందం జరిగే పరిస్థితి కనబడటం లేదని ఈ లేబర్ కోడ్స్ ప్రకారం కార్మికుల వేతన ఒప్పందాలు హక్కుల పై మాట్లాడాలంటే కార్మిక సంఘాలకు మినిమం సభ్యత్వం 20% కార్మికుల సంఖ్యాబలం కావాలన్నారు.బొగ్గు పరిశ్రమ రక్షణ కోసం, ఉద్యమ పోరాటల రూపకల్పన చేశామని జూలై 1 నుండి దశలవారి ఆందోళన కార్యక్రమాలు దేశవ్యాప్తంగా జరుగుతాయి అన్నారు.ఈ సెమినార్ లో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మంద నరసింహారావు, తుమ్మల రాజారెడ్డి. సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఎరవల్లి ముత్యంరావు, రామగుండం ఏరియా మూడు బ్రాంచ్‌ల నుండి, అధ్యక్ష కార్యదర్శులు వంగల శివరాంరెడ్డి, మెండె శ్రీనివాస్, కుంటా ప్రవీణ్, దొమ్మేటి కొమరయ్య, సాంబారు వెంకటస్వామి, చంద్రశేఖర్, సాయిలు, విజయగిరి శ్రీనివాస్, మణుగూరు ఏరియాల నుంచి దాదాపు 300 మంది కార్యకర్తలు ఈ సెమినార్‌లో పాల్గొన్నారు.

# రాజన్న సేవలో ప్రముఖులు




వేములవాడ (జనంసాక్షి): వేములవాడలోని రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన భీమేశ్వర స్వామి ఆలయాన్ని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ , తెలంగాణ ప్రభుత్వం ప్రోటోకాల్, పబ్లిక్ రిలేషన్స్ సలహాదారు హర్కర వేణుగోపాలరావు , తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ బసవరాజ్ శ్రీనివాస్ , మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం , సోమవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయానికి చేరుకున్న అతిథులకు ఆలయ అర్చకులు, వేద పండితులు వేదమంత్రోచ్చారణల మధ్య స్వస్తి స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా అర్చకులు, వేద పండితులు ఆశీర్వచనం అందించడంతో పాటు శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం చరిత్ర, ఆలయ విశిష్టత, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు.అనంతరం దేవస్థానం ఈవో ఎల్. రమాదేవి అతిథులకు స్వామివారి శేషవస్త్రం, లడ్డు ప్రసాదం అందజేసి సత్కరించారు.ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల ఎస్ పి మహేష్ బి గీతే ,వేములవాడ ఆర్డీవో కుమారి, ఆలయ అర్చకులు, వేద పండితులు, దేవస్థానం అధికారులు, ఉద్యోగులు, పోలీసు సిబ్బంది, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## టూటౌన్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన పెద్దపల్లి డీసీపీ..

**గోదావరిఖని, జనంసాక్షి:**




రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ డీసీపీ బి.రామ్‌రెడ్డి సోమవారం గోదావరిఖని డివిజన్ పరిధిలోని గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు.పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న డీసీపీకి గోదావరిఖని టూటౌన్ సీఐలు ప్రసాద్‌రావు, లింగమూర్తి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.డీసీపీ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలు,సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం రిసెప్షన్, స్టేషన్ రికార్డులను తనిఖీ చేసి సిబ్బంది సమస్యలను తెలుసుకున్నారు.తదుపరి స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు,సిబ్బంది వివరాలను ఇన్‌స్పెక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు.అలాగే స్టేషన్ పరిధిలో అధికంగా నమోదవుతున్న నేరాల స్వరూపం, రౌడీ షీటర్ల వివరాలు,అనుమానితుల ప్రస్తుత పరిస్థితులు గురించి ఆరా తీశారు.స్టేషన్‌వారీగా బ్లూ కోల్ట్స్ సిబ్బంది పనితీరు,వారి విధుల నిర్వహణ సమయాలను కూడా తెలుసుకున్నారు.అనంతరం డీసీపీ అధికారులకు పలు సూచనలు చేస్తూ, ప్రతి స్టేషన్ అధికారి తప్పనిసరిగా రౌడీషీటర్ల నివాసాలను సందర్శించి వారి స్థితిగతులపై ప్రత్యక్షంగా ఆరా తీయాలని సూచించారు.అలాగే సైబర్ నేరాలు, సీసీ కెమెరాల ప్రాముఖ్యత,రోడ్డు భద్రత,ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించి వారిని చైతన్యవంతులను చేయాలని పేర్కొన్నారు.గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాల క్రయవిక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించి, మత్తు పదార్థాల నియంత్రణకు నిరంతరం కృషి చేయాలని స్టేషన్ అధికారులను ఆదేశించారు.నేరాల నియంత్రణకు విజిబుల్ పోలీసింగ్ అత్యంత అవసరమని, పోలీసులు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించడంతో పాటు ఆకస్మిక వాహన తనిఖీలు చేపట్టాలని సూచించారు.

## జీడీకే-1,3 గనుల్లో ఎలక్ట్రికల్ భద్రతా తనిఖీ నిర్వహణ..

**గోదావరిఖని, జనంసాక్షి:**

జీఎం (సేఫ్టీ) కార్పొరేట్ సర్క్యులర్ మేరకు ఆర్జీ-1 జనరల్ మేనేజర్ వారి సూచనలతో జీడీకే-1,3వ గనులలో ఎలక్ట్రికల్ సిస్టమ్స్‌పై సమగ్ర భద్రతా తనిఖీ నిర్వహించారు.ఈ తనిఖీని ఆర్జీ-2 ఏరియా అసిస్టెంట్ సేఫ్టీ ఆఫీసర్ బి.వి.సత్యనారాయణ, వికెపి గ్రూప్ ఇంజనీర్ కె.గోపాల్ కృష్ణారెడ్డి చేపట్టారు.తనిఖీ బృందం చెక్‌లిస్ట్ ప్రకారం గని సర్ఫేస్ ఎలక్ట్రికల్ పరికరాలు, క్షుణ్ణంగా పరిశీలించ అలాగే వాటి పనితీరు, భద్రతా ప్రమాణాల అమలు, నిర్వహణ రికార్డులు, అత్యవసర పరిస్థితుల్లో అనుసరించాల్సిన విధానాలపై సూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గనులలో భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలని, విద్యుత్ పరికరాల నిర్వహణలో నిర్లక్ష్యానికి తావులేకుండా చూడాలని సూచించారు.ఎలక్ట్రికల్ భద్రతా నిబంధనలను ఖచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని పేర్కొన్నారు.అలాగే లోపాలు గుర్తించిన చోట వెంటనే సరిదిద్దే చర్యలు చేపట్టి, భద్రతా ప్రమాణాలను మరింత మెరుగుపరచాలని సంబంధిత అధికారులకు సూచించారు.సింగరేణి సంస్థలో సురక్షితమైన పనివాతావరణం కల్పించడమే లక్ష్యంగా ఇటువంటి భద్రతా తనిఖీలు నిరంతరం నిర్వహించబడుతున్నాయని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జీడీకే-1 మేనేజర్ సుధీర్ జకుల్వార్, గ్రూప్ ఇంజనీర్ అల్లం ఒదేలు, సేఫ్టీ ఆఫీసర్ జి.మహేష్, పిట్ ఇంజనీర్ పి.శేఖర్, అసిస్టెంట్ ఇంజనీర్ ఎం.క్రాంతి, వర్క్‌మన్ ఇన్‌స్పెక్టర్ (ఎలక్ట్రికల్) సంపత్ పాల్గొన్నారు.






## బాధితుల సమస్యలను

## త్వరితగతిన పరిష్కరించాలి..

**- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా..**

**గోదావరిఖని, జనంసాక్షి:**

బాధితుల నుంచి అందిన ఫిర్యాదు లపై వెంటనే స్పందించి చట్టప్రకారం వాటిని వేగవంతంగా పరిష్కరించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులను ఆదేశించారు. సోమ వారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమంలో భాగంగా, రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలు, ఫిర్యాదులను పోలీస్ కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ఫిర్యాదులను పరిశీలించిన పోలీస్ కమిషనర్ సంబంధిత పోలీస్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి అందిన ఫిర్యాదు లపై పారదర్శకంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు.ప్రజలకు మరింత చేరువయ్యే లక్ష్యంతో శాంతి భద్రతలను పరిరక్షిస్తూ,ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు రామగుండం పోలీస్ కమిషనరేట్ నిరంతరం కృషి చేస్తోందని సీపీ తెలిపారు.ఈ కార్యక్రమం లో అదనపు డీసీపీ (పరిపాలన) కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

### సింగరేణి సిమ్స్‌ను సందర్శించిన వైద్యాధికారి ప్రమోద్‌కుమార్..

గోదావరిఖని, జనంసాక్షి:



సింగరేణి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (సిమ్స్)ను జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె.ప్రమోద్‌కుమార్ సోమవారం సందర్శించారు.సిమ్స్ విద్యార్థులలో అక్యూట్ గ్యాస్ట్రోఎంటరైటిస్ (ఏజి) కేసుల క్లస్టర్ నమోదైన నేపథ్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తమైంది.ఈ నెల 13న గోదావరిఖనిలోని ఒక హోటల్‌లో జన్మదిన వేడుక సందర్భంగా బిర్యానీ తిన్నారు.అనంతరం 11 మంది ఎంబీబీఎస్ విద్యార్థులకు వాంతులు, విరేచనాలు,కడుపు నొప్పి వంటి లక్షణాలు కనిపించాయి.అస్వస్థతకు గురైన విద్యార్థులను వెంటనే ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (సిమ్స్) రామగుండంలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు.ఈ ఘటనపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్‌కుమార్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శించి బాధిత విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు.విధుల్లో ఉన్న వైద్యులతో మాట్లాడి విద్యార్థులకు అవసరమైన అన్ని వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.అలాగే విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉందని,వారిపై నిరంతర వైద్య పర్యవేక్షణ కొనసాగుతోందని తెలిపారు.ఈ సందర్భంలో డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ శ్రీరాములు, జిల్లా ఎపిడెమియాలజిస్ట్ నరేష్,హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసంలో రూ.98 వేల నష్టం

## మూడవ టౌన్ పోలీసులకు బాధితుడి ఫిర్యాదు

**కరీంనగర్, టౌన్ జూన్ 15 ( జనంసాక్షి)**

కరీంనగర్‌కు చెందిన ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి సైబర్ మోసానికి గురై రూ.98 వేల రూపాయలు కోల్పోయిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఖాన్‌పురా ప్రాంతానికి చెందిన మొహమ్మద్ ముజఫ్ఫర్ షా ఖాన్ తన హై డి ఎఫ్ సి బ్యాంకు ఖాతా నుంచి తన అనుమతి లేకుండా రూ.98,000 డెబిట్ అయినట్లు గుర్తించాడు.బ్యాంకు స్టేట్‌మెంట్ పరిశీలించగా యుపిఐ ద్వారా సంతోష్ కుమార్ బహేలీ బాస్కో పేరిట ఉన్న ఖాతాకు నగదు బదిలీ అయినట్లు తేలింది. తాను ఎలాంటి అనుమానాస్పద లింక్‌లను క్లిక్ చేయలేదని, ఎవరికీ ఓటిపిలు లేదా బ్యాంకు వివరాలు ఇవ్వలేదని బాధితుడు తెలిపాడు.వెంటనే సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయగా అకౌంట్ నెంబర్. 33704260018814 జారీ అయింది. అనంతరం మూడవ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి, గుర్తుతెలియని వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు తన డబ్బు తిరిగి ఇప్పించాల్సిందిగా కోరాడు.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.

# ప్రైవేట్ పాఠశాలల అధిక ఫీజులను అరికట్టాలి

## బీజేవైఎం పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఎంఈఓకి వినతి

ఆర్మూర్,జూన్ 15 ( జనంసాక్షి):

ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులను వసూలు చేయడం,పుస్తకాలు,యూనిఫామ్స్ పేరిట పెద్ద ఎత్తున డబ్బుల వసూళ్లను అరికట్టాలని బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు ఉదయ్ గౌడ్ ఆధ్వర్యంలో ఎంఈఓ కార్యాలయంలో సోమవారం వినతిని అందించారు. అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలల్లో స్కూల్ బస్సుల ఫిట్నెస్ ను పరీక్షించాలని సంబంధిత అధికారులు చూడాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు సరైన వసతి కల్పించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు మందుల బాలు,కౌన్సిలర్ పాన్ శ్రీనివాస్,నాగరాజ్ దొండి ఈశ్వర్,అరుణ్,బిజెపి సీనియర్ నాయకులు జెస్సు అనిల్,సుంకరి రంగన్న,ఓబీసీ పట్టణ అధ్యక్షులు మిరికల్ కిరణ్,బీజేవైఎం ప్రధాన కార్యదర్శి పెద్దోళ్ల భరత్,యాదాద్రి వంశీ,సుజన్, మనీష్, బిజెపి నాయకులు పాల్గొన్నారు.



# సుడా చైర్మన్ క్యాంపు కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు

**కరీంనగర్ అర్బన్, జూన్ 15 (జనంసాక్షి) :**

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు సుడా చైర్మన్ క్యాంపు కార్యాలయంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... బట్టి విక్రమార్క ప్రతిపక్ష నేతగా పాదయాత్ర చేసి ప్రజల సమస్యలు తెలుసుకుని నేడు ఉప ముఖ్యమంత్రి గా సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తున్నారని, వారు ఇలాంటి జన్మదినాలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గుండాటి శ్రీనివాస్ రెడ్డి, ఎండ్. మిరాజ్, బత్తిని చంద్రా గౌడ్, మిర్యాల శ్రీధర్ రెడ్డి, లావుద్య రంగ, జ్యోతి రెడ్డి, మాలోత్ మహాలక్ష్మి, షబానా, అస్తాపురం తిరుమల, అష్రఫ్ ఖురేషి, ముల్కల కవిత, యనుమల మంజుల, ఎండి నదీమ్, గుమ్మడి రాజ్ కుమార్, అనిల్, ఇమ్రాన్, పూసాల నారాయణ స్వామి, ఎండీ షహన్వా, ఎండి అనిఫ్ తదితరులు పాల్గొన్నారు.



## సంపూర్ణ క్రమ యజుర్వేద హవనంకు హాజరైన చల్మెడ

**వేములవాడ, జూన్ 15(జనంసాక్షి):**

వేములవాడలో లోకకళ్యాణార్థం రాజరాజేశ్వర బ్రాహ్మణ నిత్యాన్న సత్రం ఆధ్వర్యంలో అభినవ విద్యాతీర్థ సదనంలో నిర్వహిస్తున్న శ్రీకృష్ణ యజుర్వేద క్రమ పారాయణ పూర్వక సంపూర్ణ క్రమ యజుర్వేద హవనంకు సోమవారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరయ్యారు. అనంతరం వారికి వేద పండితులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించి ఆశీర్వచనం గావించారు. వారి వెంట బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్ర అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి బుడంగారి మహేష్, పట్టణ మాజీ కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్, సిరిగిరి చందు, గోలి మహేష్, వెంగళ శ్రీకాంత్ గౌడ్, వాసాల శ్రీనివాస్, సత్యనారాయణ రెడ్డి, లైసెట్టి మల్లేశం,పబ్బ మహేష్, రాధాకిషన్ రావు, సుంకపాక రాజు, అల్లాడి శ్రీనివాస్, పసుల అంజి, గోపు మధు, తదితరులు ఉన్నారు.



# జర్నలిస్టుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

## అదనపు కలెక్టర్‌కు 'టీఎస్‌జేయూ' వినతిపత్రం

**కరీంనగర్ బ్యూరో, జూన్ 15 (జనంసాక్షి) :**

జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, గృహ నిర్మాణం, హెల్త్ కార్డుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీఎస్‌జేయూ) నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం అదనపు జిల్లా కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డికి వారు వినతిపత్రం సమర్పించారు. నగరంలోని ఓ ప్రైవేట్ హోటల్లో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. అనిల్ కుమార్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టి.అనిల్ కుమార్, జిల్లా అధ్యక్షుడు వేల్పుల శ్రీనివాస్ మాట్లాడుతూ... ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తూ, అహర్నిశలు శ్రమిస్తున్న జర్నలిస్టుల సంక్షేమం నిర్లక్ష్యానికి గురవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో గతంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేసినప్పటికీ, ఇప్పటి వరకు ఎన్ఓసీలు మంజూరు చేయలేదని తెలిపారు. వెంటనే ఎన్ఓసీలు జారీ చేసి, ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. అలాగే జర్నలిస్టుల హెల్త్ కార్డులు అన్ని ప్రైవేట్ ఆస్పత్రుల్లో అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో



టీఎస్‌జేయూ మంచిర్యాల జిల్లా కార్యదర్శి అరుణ్ కుమార్, రాష్ట్ర నాయకులు సంపత్, కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడిగె సురేష్ గౌడ్, కోశాధికారి సూదుల వెంకటరమణ, ఉపాధ్యక్షుడు పడకంటి శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ భాస్కర్, జాయింట్ సెక్రటరీలు సతీష్, ఆవుల శ్రీనివాస్, ఈసీ సభ్యుడు చింతం వెంకటేష్, యూనియన్ సభ్యులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

**నూతన కార్యవర్గ ఎన్నిక..**

ఇటీవల నిర్వహించిన టీఎస్‌జేయూ జిల్లా కమిటీ నూతన కార్యవర్గాన్ని ఈ సందర్భంగా వెల్లడించారు. జిల్లా అధ్యక్షుడిగా వేల్పుల శ్రీనివాస్ పటేల్, ప్రధాన కార్యదర్శిగా బొడిగె సురేష్ గౌడ్, కోశాధికారిగా సూదుల వెంకటరమణ, ఉపాధ్యక్షుడిగా పడకంటి శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా భాస్కర్, జాయింట్ సెక్రటరీలుగా సతీష్, ఆవుల శ్రీనివాస్, ఈసీ సభ్యుడిగా చింతం వెంకటేష్ ఎన్నికైనట్లు ప్రకటించారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**వేములవాడ రూరల్,జూన్ 15 (జనంసాక్షి):**

వేములవాడ పట్టణ శివారులోని జయవరం వద్ద సోమవారం మధ్యాహ్నం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. కరీంనగర్ సమీపంలోని రేకుర్తి గ్రామానికి చెందిన దానే రమేశ్ (30) తాపీ మేస్త్రీగా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో సోమవారం మధ్యాహ్నం వేములవాడ శివారులోని జయవరం వద్ద అతను ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని, ఎదురుగా వచ్చిన టాటా ఏస్ వాహనం బలంగా ఢీకొట్టింది. ?ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలైన రమేశ్ ఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయాడు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.



# బంగారు భవిష్యత్తు కోసం మీ పిల్లల్ని ప్రభుత్వ

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేర్పించండి..

### ఇల్లంతకుంట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ దేవరాజు..

**ఇల్లంతకుంట జూన్ 15(జనంసాక్షి )**




ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇల్లంతకుంట జూన్ ఒకటో తేదీన ద్వితీయ సంవత్సరం 15 తేదిన సోమవారం ఈ రోజు ప్రథమ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు తరగతులు ప్రారంభం అయినవి. కళాశాలలో మెరుగు అయిన మౌళిక వసతులు కల్పించడం తో పాటు అనుభవం గల అధ్యాపకులచే నాణ్యమైన విద్య బోధన జరుగుచున్నవి డిజిటల్ తరగతి గదులు అధునాతన లైబ్రరీ అందుబాటులో ఉన్నవి..మార్చి మరియు మే..2026లో నిర్వహించిన ఇంటర్ మీడియట్ వార్షిక పరీక్షలలో అన్ని సబ్జెక్టులలో 100శాతం ఉత్తీర్ణత సాధించి జిల్లలోనే ప్రభుత్వ కళాశాలలో ప్రథమ స్థానంలో ఇల్లంతకుంట మండల జూనియర్ కళాశాల నిలిచినది. మండలములో పదవ తరగతి లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు ఎక్కడికో వెళ్లకుండా ఇల్లంతకుంట ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ప్రవేశం పొందాలని నాణ్యమైన విద్య ను పొందాలని కోరడమైనది. స్కాలర్షిప్ సౌకర్యం ఉచిత పాఠ్య పుస్తకాలు మొదలగు ఇతర సదుపాయాలు ఉన్నాయని ఇల్లంతకుంట జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ దేవరాజు గారు మాట్లాడుతూ అన్నారు.

## ఉల్లంపల్లి కరీంనగర్ డెయిరీ అధ్యక్షులుగా పత్తెం రాజమౌళి ఎన్నిక

## డైరెక్టర్ గా కొండ మల్లికార్జున్,పత్తెం రాజు,బల్లు లింగయ్య ఎన్నిక

**చిగురుమామిడి జూన్ 15(జనంసాక్షి):**



మండలంలోని ఉల్లంపల్లి కరీంనగర్ డెయిరీ అధ్యక్షులుగా పత్తెం రాజమౌళిని ఎన్ను కున్నట్లు పాల కేంద్రం కార్యదర్శి కోల ప్రభాకర్ తెలిపారు. పాల కేంద్రంలో నిర్వహించిన జనరల్ బాడీ సమావేశం అనంతరం ఈ ఎన్నికలు నిర్వహించినట్లు తెలిపారు. డైరెక్టర్లుగా కొండ మల్లికార్జున్, పత్తెం రాజు,బల్లు లింగయ్యలను ఎన్నుకున్నట్లు తెలిపారు. పాల ఉత్పత్తిదారుల సంక్షేమం,పాల కేంద్రం అభివృద్ధి, వినియోగదారుల సంక్షేమం కోసం నిరంతరం పని చేస్తామని అధ్యక్షులు పేర్కొన్నారు.వ్యవసాయంతోపాటు పాడి పరిశ్రమను రైతులు మరింత పెంపొందించుకొని ఆర్థిక అభివృద్ధి సాధించాలని వారు కోరారు.ఎన్నికైన అధ్యక్షులకు, డైరెక్టర్లకు పాల ఉత్పత్తిదారులు, గ్రామస్తులు, అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు కొత్త తిరుపతి,సమ్మయ్య,ఓనర్ సమ్మయ్య,కానవేణి తిరుపతి,జెరిపోతుల శింగరయ్య, సుధగోని రాజేంద్రప్రసాద్,మిల్క్ టెస్టర్ పత్తెం అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## వీణవంక ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు

# ఉపాధ్యాయులు ముందుకు తీసుకెళ్లాలి

## జిల్లా విద్యాధికారిప్రశాంత్ రెడ్డి

**వీణవంక జూన్15 (జనం సాక్షి )**




వీణవంక ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి ప్రభుత్వ ఉపాధ్యాయులు విద్యా ప్రమాణాలు మెరుగుపరచాలని కరీంనగర్ జిల్లా విద్యాధికారి ఎన్. ప్రశాంత్ రెడ్డి సోమవారం రోజున అన్నారు.వీణవంక మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలను సందర్శించి,విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసి, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.మండల విద్యాధికారి శోభ రాణి, ప్రధానోపాధ్యాయులు పులి అశోక్ రెడ్డి,జిల్లా విద్యాధికారి ప్రశాంత్ రెడ్డి కు ఘనంగా శాలువాతో సన్మానించారు,వారికి పూల పుష్పగుచ్చం అందజేశారు.ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా విద్యా బోధన అందించాలని,ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులను ఆకర్షించేలా ప్రణాళికలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల మౌళిక వసతులతో పాటు మెరుగైన విద్యా బోధన ఉందని,విద్యార్థులు, తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉపాధ్యాయుల హాజరు పట్టిక పరిశీలించారు అనంతరం మండలంలోని మల్లన్నపల్లి గ్రామంలో ఇటీవల విద్యార్థులు లేక మూతపడిన ప్రాథమిక పాఠశాలను గ్రామస్థుల విజ్ఞప్తి మేరకు సోమవారం పునఃప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఎస్.శోభారాణి,స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పులి అశోక్ రెడ్డి, నాగిరెడ్డి,ఉపాధ్యాయులు,సీఆర్పీలు, తదితరులు ఉన్నారు.

# యూరియా యాప్ లో సాంకేతిక మార్పులు చేపట్టాలి

**●రైతుబంధు ఇవ్వకుంటే రాష్ట్ర వ్యాప్త ఆందోళన ●బిజెపి బోధన్ నియోజకవర్గ ఇన్చార్జి వడ్డీ మోహన్ రెడ్డి**

**ఎడపల్లి, జూన్ 15 ( జనంసాక్షి ) :**



యూరియా యాప్ లో సాంకేతిక మార్పులు చేపట్టి ప్రతీ రైతుకు యూరియా అందే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అలాగే రైతుబంధు ఇవ్వకుంటే రాష్ట్రవ్యాప్త ఆందోళనకు బిజెపి సిద్ధంగా ఉందని భారతీయ జనతా పార్టీ బోధన్ నియోజకవర్గ ఇన్చార్జి వడ్డీ మోహన్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం ఎడపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి అనంతరం తహసీల్దార్ దత్తాద్రికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వడ్డీ మోహన్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆన్లైన్ ఎరువుల బుకింగ్ యాప్ వల్ల రైతులు క్షేత్రస్థాయిలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా, ప్రభుత్వంగానీ, అధికారులుగానీ ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. అయితే ప్రస్తుత విధానంలో యూరియా బుక్ చేసుకునేందుకు 'మండలాన్ని' ప్రామాణికంగా తీసుకోవడం క్షేత్రస్థాయిలో రైతులకు ఇబ్బందులను కలిగిస్తోందన్నారు. మండల కేంద్రం లేదా యాప్ సూచించిన పంపిణీ కేంద్రాలు అనేక గ్రామాలు దూరంగా ఉంటున్నాయని దీనివల్ల బుక్ చేసుకున్న యూరియా బస్తాలను తమ గ్రామాలకు తరలించుకోవడానికి రైతులు అదనపు రవాణా ఖర్చులు భరించడంతో పాటు వ్యయప్రయాసలకు గురవుతున్నారన్నారు. ఈ సమస్య పరిష్కారానికి యాప్ లో మండల యూనిట్ కి బదులుగా రైతులకు అత్యంత చేరువలో ఉండే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను లేదా స్థానికంగా ప్రభుత్వ గుర్తింపు పొందిన ఫెర్టిలైజర్ దుకాణాలను పంపిణీ యూనిట్లుగా మార్చాలని ఆయన కోరారు. అలాగే, ప్రస్తుత సీజన్ కు సంబంధించి మండలంలో రైతులు ఇప్పటికే వరి నాట్లు వేసే పనుల్లో నిమగ్నమై ఉన్నారు. కానీ, ఇప్పటి వరకు ఒక ఎకరానికి ఎన్ని బస్తాల యూరియాను కేటాయిస్తారనే అంశంపై ప్రభుత్వ స్థాయి నుంచి ఎలాంటి అధికారిక స్పష్టత లేదన్నారు. ఇది రైతాంగంలో తీవ్ర అయోమయానికి దారితీస్తోందన్నారు. పై విషయాలను సానుకూలంగా పరిశీలించి, యూరియా బుకింగ్ యాప్లో తక్షణమే తగిన సాంకేతిక మార్పులు చేసి, అలాగే ఎకరానికి యూరియా కేటాయింపులపై స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసి రైతులను ఆదుకోవాలని వడ్డీ మోహన్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కందగట్ల రామచందర్, ఎడపల్లి మండల అధ్యక్షుడు కోల ఇంద్రకరణ్, సోషల్ మీడియా ఇంచార్జ్ కూరెళ్ల శ్రీధర్, నాయకులు మల్లెపూల శ్రీనివాస్, సాయి వేణు, గెంటే శ్రీనివాస్, సృజన్, రాకేష్, సాయి, సుధాకర్, అరుణ్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వన్యప్రాణి సంరక్షణ అందరి బాధ్యత

### ప్రముఖ న్యాయవాది ఉమా మహేష్

**జగిత్యాల జనం సాక్షి (జూన్ 15):**



వన్యప్రాణి పరిశోధకుడు , సామాజిక కార్యకర్త డాక్టర్ వెంకటేష్ కు రాష్ట్రస్థాయి అవార్డు వచ్చిన సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి, హైకోర్టు న్యాయవాది కూర్మాచలం ఉమా మహేష్ సన్మానించారు.

ఈ సందర్భంగా న్యాయవాది ఉమామహేష్ మాట్లాడుతూ. వన్యప్రాణి పరిశోధకుడు, హైదరాబాద్ టైగర్ కన్జర్వేషన్ సొసైటీ ప్రతినిధి డాక్టర్ వెంకట్ ఎనగందుల కు తెలంగాణ రాష్ట్ర బయోడైవర్సిటీ బోర్డు నుండి బెస్ట్ బయోడైవర్సిటీ కన్జర్వర్ (ఉత్తమ జీవ వైవిధ్య సంరక్షణ) అవార్డు హైదరాబాదులో అందుకోవడం అభినందనీయం అని అన్నారు. గత 12 సంవత్సరాలుగా వన్యప్రాణి పరిశోధనకునిగా , వన్యప్రాణుల సంరక్షణకై కృషి చేస్తున్న డాక్టర్ వెంకట్ కి అవార్డు రావడం ఎంతో సంతోషించదగ్గ విషయం అని అన్నారు. వన్యప్రాణుల పట్ల ప్రేమతో ఉండాలని, వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత అని ఈ సందర్భంగా న్యాయవాది ఉమా మహేష్ తెలిపారు.

## త్రిబుల్ ఐటీ సీటు సాధించిన విద్యార్థినిలకు ఘన సన్మానం

**మల్లాపూర్, జూన్15(జనంసాక్షి)**



మల్లాపూర్ మండలం రేగుంట గ్రామానికి చెందిన బొమ్మెన లాస్యశ్రీ, మూడంపల్లి హర్షిణి. బాసర త్రిపుల్ ఐటీ లో మరియు మరిపల్లి సహస్ర మహాబూబ్ నగర్ త్రిబుల్ ఐటీ లో సీటు సాధించారు. అలాగే బొల్లారపు కృత్తిక సాక్షి ఎన్ ఎమ్, ఎమ్ ఎస్ స్కాలర్షిప్ సాధించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ వారిని అభినందిస్తూ రేగుంట గ్రామ సర్పంచ్ తీట్ల లహరి రాజేష్ ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ రేగుంట ప్రభుత్వ పాఠశాలలో చదివి అత్యధిక మార్కులు తెచ్చుకుని బాసర త్రిబుల్ ఐటీ లో సీటు సాధించడం గ్రామ ప్రజలకు గర్వకారణమని, ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారికి మాత్రమే ఇలాంటి అవకాశాలు వస్తుంటాయని, భవిష్యత్తులో పట్టుదలతో చదివి ఉన్నతమైన స్థానానికి చేరుకోని గ్రామానికి మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వినీత, పాలకవర్గ సభ్యులు కలసాని రాజన్న, మహమ్మద్ బషీర్, బాస రాజరెడ్డి, బొల్లారపు పుష్ప. జి.పి.ఒ రాములు, కారోబార్ సుధాకర్, హైస్కూల్ హెడ్ మాస్టర్ రాజు, ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్ శంకర్ మరియు ఉపాధ్యాయ బృందం, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలతోనే మానవ మనుగడ..

## స్కై స్కూల్‌లో మొక్కల నాటే కార్యక్రమం..




**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జూన్ 15 (జనంసాక్షి):** విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా వేములవాడలోని స్కై స్కూల్లో విద్యార్థులతో సోమవారం మొక్కల నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మహేష్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడం నేటి పరిస్థితుల్లో అత్యవసరమన్నారు.ప్లాస్టిక్ వినియోగం పెరగడం, అధికంగా సిమెంట్ నిర్మాణాలు చేపట్టడం వల్ల నేల సారవంతత తగ్గిపోతుందన్నారు.గ్లోబల్ వార్మింగ్ ప్రభావంతో ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రకృతిని విచక్షణా రహితంగా వినియోగించడం వల్ల పర్యా వరణ సమతుల్యత దెబ్బతింటోందన్నారు. వర్షాకాలం ప్రారంభమైన క్రమంలో ప్రతి విద్యార్థి తమ ఇంటి పరిసర ప్రాంతాల్లో కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని సూచించారు. విద్యా సంస్థల ప్రారంభోత్సవంలో భాగంగా మొక్కల నాటే కార్యక్రమం చేపట్టడం ఆనందదాయకమని, విద్యార్థుల్లో పర్యావరణ బాధ్యతను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తామన్నారు. విద్యార్థులు ఉత్సాహంగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను నిర్వర్తించారన్నారు.ఈ కార్యక్రమంలో స్కై స్కూల్ ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ పి. జమున, ఉపాధ్యాయులు శైలజ,మమత, అంజలి,హరిత,లత పాల్గొన్నారు.

## మారుతి నగర్‌లో డ్రైనేజీ, మిషన్ భగీరథ సమస్యలపై సర్పంచ్ క్షేత్రస్థాయి పరిశీలన

**రామగిరి జనం సాక్షి 04:**
రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని మారుతి నగర్ కాలనీలో నెలకొన్న డ్రైనేజీ సమస్యలు, మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీలపై గ్రామ సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి సోమవారం క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించారు. గ్రామంలోని మౌలిక వసతుల సమస్యల పరిష్కారంలో భాగంగా నిర్వహించిన ఈ పర్యటనలో కాలనీలో మురికినీరు సక్రమంగా ప్రవహించక నిల్వ ఉండటం వల్ల దోమలు విపరీతంగా వ్యాపిస్తున్నాయని, దీంతో స్థానికులు అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని సర్పంచ్ గుర్తించారు. డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచి సమస్యకు శాశ్వత పరిష్కారం చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. అలాగే మిషన్ భగీరథ పథకం కింద చేపట్టిన పైప్‌లైన్ పనులను సిబ్బంది పూర్తి చేయకుండా వదిలేయడంతో పాటు, రోడ్లపై తవ్వకాలు చేసిన ప్రాంతాలను పునరుద్ధరించకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. పైప్‌లైన్ లీకేజీల కారణంగా తాగునీరు వృథాగా పోవడమే కాకుండా నీటి నాణ్యత దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని సర్పంచ్ హామీ ఇచ్చారు. ఈ పరిశీలన కార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యుడు చావ గణేష్, కాలనీ పెద్దలు,





గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## గాలిపల్లి హైస్కూల్, ప్రాథమిక పాఠశాల, ఇల్లంతకుంట ప్రాథమిక పాఠశాలలను సందర్శించిన జిల్లా విద్యాధికారి

**ఇల్లంతకుంట జూన్ 15(జనంసాక్షి)**
ఇల్లంతకుంట మండలంలోని గాలిపల్లి హైస్కూల్, గాలిపల్లి ప్రాథమిక పాఠశాల, ఇల్లంతకుంట ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో విద్యా బోధన, మౌలిక వసతులు, విద్యార్థుల హాజరు వివరాలను పరిశీలించారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న నాణ్యమైన విద్య, సౌకర్యాల గురించి అవగాహన కల్పించాలని సూచించారు. విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపుతో పాటు క్రమశిక్షణ, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి బి. జగన్మోహనరెడ్డి పాటు మండల విద్యాధికారి చెప్యాల శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యాయులు పాలుగోన్నారు.

## జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామంలో టాస్క్‌ఫోర్స్ దాడులు

### 150 ట్రాక్టర్ల ఇసుక డంప్‌లు, వాహనాల సీజ్

**జమ్మికుంట, జూన్ 15 (జనంసాక్షి):**
జిల్లాలో అక్రమ ఇసుక తవ్వకాలు, నిల్వలపై కరీంనగర్ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ బృందాలు సోమవారం జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టాయి. ఈ దాడుల్లో భారీ మొత్తంలో అక్రమ ఇసుక నిల్వలు బయట పడటం కలకలం రేపింది. టాస్క్‌ఫోర్స్ ఏసీపీ వాసాల సతీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ దాడుల్లో గ్రామ శివారులో అక్రమంగా నిల్వ ఉంచిన మూడు భారీ ఇసుక డంప్‌లను పోలీసులు గుర్తించారు. ఒక డంప్‌లో సుమారు 100 ట్రాక్టర్ లోడ్లు, మిగిలిన రెండు డంప్‌లలో 50 ట్రాక్టర్ లోడ్ల ఇసుకను గుర్తించి సీజ్ చేశారు. అలాగే



అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను కూడా పోలీసులు పట్టుకున్నారు. స్వాధీనం చేసుకున్న మొత్తం 150 ట్రాక్టర్ల ఇసుక నిల్వలను, వాహనాలను తదుపరి చట్టపరమైన చర్యల కోసం జమ్మికుంట పోలీసులకు అప్పగించారు.





## విద్యార్థి సంఘం నాయకుడు నాగరాజుపై పెట్టిన కేసును ఎత్తివేయాలి

### విద్యార్థి సంఘాల డిమాండ్

**బోధన్, జూన్ 15 ( జనంసాక్షి ) :**
విద్యార్థి సంఘం నాయకుడు నాగరాజుపై పెట్టిన కేసును ఎత్తివేయాలని బోధన్ విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఆర్డీవో, ఏసీపీలకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల జాక్ నాయకులు ఎన్.బాల్ రాజ్ మాట్లాడుతూ, స్థానిక బోధన్ పట్టణంలో గల చైతన్య ఒకేషనల్ కళాశాల యాజమాన్యం కిషన్ విద్యార్థులకు అధిక ఫీజులు వసూలు చేస్తూ, ల్యాబ్ మరియు ఎగ్జామ్స్ ఫీజులు కూడా అధికంగా వసూలుకు పాల్పడుతున్నారన్నారు. అదేవిధంగా చదువు పూర్తి అయిన విద్యార్థులకు టీసీ, మెమోలు ఇవ్వకుండా యాజమాన్యం ఇబ్బందులకు గురించేస్తున్నారన్నారు. మా తోటి విద్యార్థి సంఘం నాయకుడు నాగరాజుకు సదురు విద్యార్థులు ఈ విషయాలు చెప్పడం మూలంగా విద్యార్థి సంఘం నాయకుడు నాగరాజు పలుమార్లు యాజమాన్యంతో మాట్లాడిన సానుకూలంగా స్పందించక పోవడం జరిగిందన్నారు. యాజమాన్యం మా కళాశాల మా ఇష్టం. మీరెవరు మాకు చెప్పడానికి అని దురుసుగా నాగరాజుతో మాట్లాడి కావాలనే కక్షపూరితంగా తప్పుడు ఆరోపణలు చేసి కేసుపెట్టడం జరిగిందని అందువల్ల అధికారులు పూర్తి స్థాయిలో చైతన్య ఒకేషనల్ కళాశాల పై సమగ్ర విచారణ చేసి కళాశాల యాజమాన్యం కిషన్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా విద్యార్థి సంఘం నాయకుడైన నాగరాజుపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని విజ్ఞప్తి చేశారు. ఇకనైనా కళాశాల యాజమాన్యం విధానం మార్చుకొని విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయకుండా విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇచ్చేయాలని, లేని పక్షంలో విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఎంతవరకైనా పోరాడతామన్నారు. విద్యార్థులను సమస్యలకు గురి చేస్తే ఎవ్వరిని కూడా ఉపేక్షించమని విద్యార్థి సంఘాలుగా ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు ఎండి మోషిన్, ,తల్లారి సంజయ్, ప్రతాప్, రాజన్న, కిరణ్, మోహన్, రాజు, శ్రీనులు పాల్గొన్నారు.



## దళితులు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలను ఇవ్వాలి

### సీపీఐ (ఎం-ఎల్ ) మాస్ లైన్ (ప్రజాపంథా) పార్టీ డిమాండ్

**బోధన్, జూన్ 15 ( జనంసాక్షి ) :**
నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని రెవెన్యూ డివిజనల్ కార్యాలయం (ఆర్ డీ వో) ఎదుట సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) పార్టీ, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ల ఆధ్వర్యంలో సాలూర మండలం తగ్గేల్లీ మరియు ఖాజాపూర్ గ్రామాలకు చెందిన దళితులు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలని ధర్నా చేసి ఆర్డీవో విజయ కుమారికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కే. గంగాధర్, సీపీఐ (ఎం-ఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి బి. మల్లేష్ లు మాట్లాడుతూ, బోధన్ డివిజన్ పరిధిలోని మండలం ఖాజాపూర్ తగ్గేల్లి గ్రామంలోని పేద దళిత కుటుంబాలకు చెందిన వారు ఖాజాపూర్ లో సీలింగ్ భూమి మూడు దళిత కుటుంబాలు గత 25 సంవత్సరాలుగా , తగ్గేల్లీలో 8 కుటుంబాల దళితులు గత తొమ్మిది సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్నాప్పటికీ వారికి ఇప్పటికీ పట్టాలు ఇవ్వకపోవడంతో రైతు బంధు, బ్యాంకులో రుణ సదుపాయం, సాగుకు ముందు విత్తనాలు ఎరువులు కంట పండిన తర్వాత దిగుబడిని అమ్మడం తదితర ప్రతియోజనాలను పొందలేకపోతున్నారని అందుకని వెంటనే వీరికి పట్టా పాస్ బుక్కులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ (ఎం-ఎల్) మాస్ లైన్ ప్రజా (పంథా) పార్టీ మండల కార్యదర్శి పడాల శంకర్, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు జి. దేవయ్య, సి హెచ్. రమేష్, లాలయ్య, గంగారాం, బి. సాయిలు, లక్ష్మణ్, కే.గంగాధర్ అబ్బయ్య, సి.హెచ్ రాములు తదితరులు పాల్గొన్నారు.



## జనంసాక్షి కథనానికి స్పందన

# సమస్యకు పరిష్కారం.. స్పందించిన విద్యుత్ అధికారులు

### ప్రమాదకర స్థితిలో ఉన్న విద్యుత్ స్తంభం మరమ్మతులు








**సదాశివనగర్ జూన్15 (జనంసాక్షి)**
మండలంలోని ఉత్తునూర్ గ్రామ శివారులో ఉన్న 25 నంబర్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ప్రమాదకరంగా వంగిపోయిన విద్యుత్ స్తంభం సమస్య ఎట్టకేలకు తీరింది. ఇటీవల ఈ సమస్యపై 'జనంసాక్షి' దినపత్రికలో "ట్రాన్స్కో జర దేఖో" శీర్షికన ప్రచురితమైన కథనానికి విద్యుత్ శాఖ అధికారులు స్పందించారు. వర్షాకాలం ప్రారంభం కావడంతో, ఏ క్షణంలోనైనా ఆ స్తంభం కూలి ప్రమాదం జరగవచ్చని గ్రామస్థులు, రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. జనంసాక్షి కథనం ద్వారా ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడంతో విద్యుత్ శాఖ సిబ్బంది తక్షణమే రంగంలోకి దిగారు. వంగిపోయిన విద్యుత్ స్తంభనీకు కొత్త స్తంభాన్ని అమర్చి బలంగా ఉండేలా మరమ్మతులు చేశారు. కిందకు ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగలను లాగి, సక్రమంగా అమర్చడం ద్వారా పొంచివున్న ప్రమాదాన్ని తప్పించారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, పరిష్కార మయ్యేలా చేసిన 'జనంసాక్షి' పత్రికకు అలాగే వెంటనే స్పందించి మరమ్మతులు చేపట్టిన విద్యుత్ శాఖ అధికారులకు, సిబ్బందికి రైతులు ధన్యవాదాలు తెలిపారు.



## ఆంధ్ర నగర్ వైకుంఠధామంలో చెట్ల నరికివేత

### జనతా గ్యారేజ్ లో ప్రస్తావించిన మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి

**ఆర్మూర్,జూన్ 15(జనంసాక్షి):**
ఆర్మూర్ నియోజకవర్గంలోని నందిపేట్ మండలం ఆంధ్ర నగర్ గ్రామంలో వైకుంఠధామంలో పెంచిన చెట్ల నరికివేత పై ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. జనతా గ్యారేజ్ క్రైమ్ నెంబర్ 18లో భాగంగా గ్రామంలోని వైకుంఠధామాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి సందర్శించి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ తీరుపై మండిపడ్డారు. అకారణంగా సుమారు 150 పైగా వృక్షాలుగా మారిన చెట్లను నరికి వేయించి మంటల్లో కాల్చివేశారని చెప్పారు. ఆనాడు హరితహారం కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ జిల్లాలో ఉత్తమ పచ్చదనంలో ఉత్తమ గ్రామీణ అవార్డు ఆంధ్రనగర్ కు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్నారని వివరించారు. తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ వైకుంఠధామాలను పచ్చని ప్రకృతి వనాలుగా మార్చితే కాంగ్రెస్ పార్టీ హయాంలో ప్రజా పాలనలో చెట్లు మంటల్లో కాలాయని ఎద్దేవా చేశారు. ఆంధ్ర నగర్ గ్రామంలో చెట్ల నరికివేత పై జిల్లా కలెక్టర్ కు గ్రామస్తులు ఫిర్యాదు చేశారన్నారు. ఇకనైనా జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు, అటవీశాఖ అధికారులు స్పందించి చెట్ల నరికివేతకు బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ రామకృష్ణ, నందిపేట్ మండల అధ్యక్షుడు మచ్చర్ల సాగర్, మాజీ జడ్పిటిసి ఎర్రటి ముత్యం, సర్పంచులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




### దోస్త్ మూడో విడత రిజిస్ట్రేషన్ గడువు

# జూన్ 21 వరకు పొడిగింపు

**కరీంనగర్ , జూన్ 15 ( జనం సాక్షి)**
డిగ్రీ ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న దోస్త్ (డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ) మూడో విడత రిజిస్ట్రేషన్ గడువును జూన్ 21 వరకు పొడిగించినట్లు ఎస్.ఆర్.ఆర్. ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (అటానమస్) ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. రామకృష్ణ తెలిపారు. ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో విద్యార్థులకు అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రొఫెసర్ రామకృష్ణ వివరాల ప్రకారం, మూడో విడత రిజిస్ట్రేషన్లకు జూన్ 21 వరకు అవకాశం కల్పించగా, వెబ్ ఆప్షన్ల నమోదుకు జూన్ 22 వరకు గడువు నిర్ణయించారు. జూన్ 25న సీట్ల కేటాయింపు (సీట్ అలాట్‌మెంట్) జరగనుండగా, సీట్లు పొందిన విద్యార్థులు జూన్ 26 నుంచి జూలై 2 వరకు ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ పూర్తి చేయాల్సి ఉంటుందని తెలిపారు. అదేవిధంగా, దోస్త్ మొదటి, రెండో, మూడో విడతల్లో సీట్లు పొందిన విద్యార్థులు సెల్ఫ్ రిపోర్టింగ్ అనంతరం జూన్ 27 నుంచి జూలై 4 వరకు సంబంధిత కళాశాలల్లో హాజరై అడ్మిషన్ కన్ఫర్మేషన్ ప్రక్రియ పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఒరిజినల్ ఇంటర్మీడియట్ ట్రాన్స్‌ఫర్ సర్టిఫికేట్ (టి.సి.)తో పాటు ఇతర విద్యార్హతల ధ్రువపత్రాల జిరాక్స్ కాపీలను సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. జూలై 6వ తేదీ నుంచి డిగ్రీ ప్రథమ సంవత్సరం తరగతులు ప్రారంభం కానున్నాయని ఆయన వెల్లడించారు. విద్యార్థులు ప్రవేశ ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం చేయకుండా నిర్దేశిత గడువుల్లో అన్ని దశలను పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ విద్యా సంవత్సరానికి ఎస్.ఆర్.ఆర్. ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నూతనంగా ప్రవేశపెట్టిన ఏఈడీపీ కోర్సులైన బీకాం (రిటైల్ ఆపరేషన్స్), బీకాం (బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్), బీఎస్సీ (హెల్త్ కేర్) కోర్సుల్లో ఇంకా సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అలాగే ఇతర సంప్రదాయ మరియు ఉద్యోగావకాశాలు కలిగిన కోర్సుల్లో కూడా పరిమిత సంఖ్యలో సీట్లు మిగిలి ఉన్నాయని వెల్లడించారు. నాణ్యమైన విద్య, అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం, ఆధునిక మౌలిక సదుపాయాలు, విద్యార్థుల అభివృద్ధికి అనుకూలమైన వాతావరణం కలిగిన ఎస్.ఆర్.ఆర్. ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ప్రవేశం పొందేందుకు దోస్త్ గడువు పొడిగింపును విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. రామకృష్ణ కోరారు. విద్యార్థులు తమ ఆసక్తి, భవిష్యత్ లక్ష్యాలకు అనుగుణంగా కోర్సులు ఎంపిక చేసుకొని వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవాలని సూచించారు.



## నూతన ఎస్సైని సన్మానించిన వార్డ్ మెంబర్స్

**కమ్మర్పల్లి జూన్ 15(జనంసాక్షి)**
కమ్మర్పల్లి మండల ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సిహెచ్.సతీష్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన ఉప్లూర్ గ్రామ వార్డు మెంబెర్స్ నాయకులు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ బైక్ పై ప్రయాణిస్తున్నప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, కారులో వెళ్తున్నప్పుడు సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలి, వాహనం నడుపుతూ ఫోన్ మాట్లాడకూడదని ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని గ్రామాల్లో జరుగుతున్న డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు రోడ్డు ప్రమాదాలు,సంఘటనలు గురించి శాంతి భద్రత ల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప్లూర్ గ్రామ వార్డు మెంబెర్స్ కొమ్ముల సంతోష్,దాసరి రాకేష్,బైరగోని అజయ్,విబుది అనిల్,నాయకులు అజారోద్దీన్, మొహమ్మద్ సాదిక్,నడుకుడ క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

**సదాశివనగర్ జూన్ 15 (జనంసాక్షి)**
సదాశివనగర్ మండలం మోడేగామ గ్రామ శివారులో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై పోలీసులు దాడి నిర్వహించారు. ఎస్సై పుష్పరాజ్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ. 35,700 నగదు, ఐదు సెల్‌ఫోన్లు, నాలుగు మోటార్ సైకిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పేకాట నిర్వహణపై వచ్చిన సమాచారంతో పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టి దాడి చేసినట్లు తెలిపారు.
నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై పుష్పరాజ్ వెల్లడించారు. మండలంలో చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజలు కూడా ఇలాంటి కార్యకలాపాలపై సమాచారం అందించాలని ఆయన సూచించారు.





## అసైన్డ్ భూముల విక్రయాలపై విచారణ జరపాలని తహసీల్దార్‌కు వినతి

భిక్కనూరు జూన్ 15 (జనం సాక్షి):
భిక్కనూర్ గ్రామ పరిధిలోని ఎం.ఎస్.ఎన్ కంపెనీ యాజమాన్యం ఆధీనంలో ఉన్న అసైన్డ్ భూముల కొనుగోలు, విక్రయాలపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరుతూ భిక్కనూరు గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు గ్రామపంచాయతీ వార్డు సభ్యులు గజ్జె వేణు, కర్రోళ్ల రాజు,తహసీల్దార్ కు ఫిర్యాదు సమర్పించారు. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం, భిక్కనూరు గ్రామ పరిధిలోని కొన్ని అసైన్డ్ భూములు ప్రస్తుతం ఎం.ఎస్.ఎన్ కంపెనీ ఆధీనంలో ఉన్నాయని తెలిపారు. అసైన్డ్ భూములు ప్రభుత్వ నిబంధనల ప్రకారం విక్రయించరానివి అయినప్పటికీ,అవి ఎలా కంపెనీ చేతుల్లోకి వెళ్లాయనే అంశంపై అనుమానాలు వ్యక్తం చేశారు.
ఈనేపథ్యంలో,ఎం.ఎస్.ఎన్ కంపెనీ ఆధీనంలో ఉన్న భూములు నిజంగా అసైన్డ్ భూములేనా? అయితే ఆభూములు ఎవరికి కేటాయించబడ్డాయి? కేటాయింపులు పొందిన అసలు లబ్ధిదారులు ఎవరు? వారుభూములను స్వయంగా విక్రయించారా? లేక ఇతరుల పేర్లపై మార్పిడి జరిగిందా? అనే అంశాలపై అధికారికంగా దర్యాప్తు జరపాలని కోరారు. అలాగే,అసైన్డ్ భూముల బదిలీలు చట్టబద్ధంగా జరిగాయా లేదా అనే విషయాన్ని కూడా పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. భూముల యాజమాన్య మార్పిడి ప్రక్రియలో ఏవైనా నిబంధనల ఉల్లంఘనలు జరిగి ఉంటే వాటిపై తగిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారులు కోరారు. గ్రామ ప్రజల హక్కులు,ప్రభుత్వ భూముల పరిరక్షణ దృష్ట్యా ఈవ్యవహారంపై రెవెన్యూ అధికారులు సమగ్ర విచారణ చేపట్టి, వాస్తవాలను వెలికితీయాలని,అసైన్డ్ భూములకొనుగోలు? విక్రయాలకు సంబంధించిన పూర్తి వివరాలను ప్రజలకు వెల్లడించాలని వారు డిమాండ్ చేశారు.

## బిఎల్ఏ-2 పత్రాలను ఆర్డివోకు అందించిన బిజెపి నాయకులు

**బోధన్,జూన్ 15 (జనంసాక్షి ) :**
బోధన్ నియోజకవర్గంలోని బోధన్ పట్టణం, బోధన్ రూరల్, సాలూర మండలాలకు సంబంధించిన బీఎల్ఎ-2 పతాలను సోమవారం బీజేపి నాయకులు ఆర్డీవో విజయ కుమారికి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాసులోటి గోపికిషన్, కోల ఇంద్రకరణ్, రావుబా గంగాధర్, సిర్ప సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



జనంసాక్షి



## కలెక్టర్ కార్యాలయంలో హాస్పిటల్ డెవలప్‌మెంట్ సొసైటీ సమావేశంలో పాల్గొన్న కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

**మెట్ పల్లి, జూన్ 15(జనంసాక్షి)**



జగిత్యాల కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పలు అభివృద్ధికి సంబంధించిన అంశాలపై ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ చర్చించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో భాగంగా ఆసుపత్రి అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు త్వరగా విడుదల కావాలని కోరడమైనదని రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు మౌలిక వసతులను అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఇతర అవసరమైన సిబ్బంది నియామకాలు చేపట్టి మానవ వనరులు పెంచాలని కోరారు. ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి వైద్య సేవలు నిరంతరంగా అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రిలో అవసరమైన అన్ని విభాగాలను ఏర్పాటు చేసి బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి లేకుండా జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలోనే అన్ని రకాల వైద్య సేవలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు ఆసుపత్రి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు.



## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ని గంట లోనే రికవరీ చేసిన గన్నేరువరం పోలీసులు

**పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ సీఈఐఆర్ టెక్నాలజీతో ఫోన్ స్వాధీనం**

**బాధితునికి అప్పగించిన గన్నేరువరం ఎస్ఐ జి.నరేందర్ రెడ్డి, కానిస్టేబుల్ సాయి ప్రేమ్**

**గన్నేరువరం, జూన్ 15 (జనంసాక్షి):**
గన్నేరువరం మండలంలోని ఖాసింపేట గ్రామానికి చెందిన బద్ధం చొక్కా రెడ్డి అనే వ్యక్తి 15 వతేదిన సోమవారం ఖాసింపేట్ గ్రామంలో తన ఫోన్ పోగొట్టుకున్నడని గన్నేరువరం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా పోలీస్ కానిస్టేబుల్ పి. సాయి ప్రేమ్ ఆ పిర్యాదుని స్వీకరించి లిలిలి.ఇవతితీ.ఐనీల.తిని అనే వెబ్సైట్లో ఫోన్ల యొక్క ఐఎంఈఐ నెంబర్ ను ఎంటర్ చేసి, బ్లాక్ చేసారు. అట్టి ఫోన్లో ఈ వెబ్సైట్ ద్వారా దొరికిన వ్యక్తి వివరాలతో కూడిన సమాచారం గన్నేరువరం పోలీసులకు చేరింది. సమాచారం అందుకున్న పోలీసులు ఫోన్ దొరికిన వ్యక్తి నుండి ఫోన్ స్వాధీనం చేసుకుని, పోగొట్టుకున్న వ్యక్తికి అందజేశారు.. ఫోను పోగొట్టుకున్న వ్యక్తి గంటలోనే ఫోన్ అప్పగించినందుకు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## కొండగట్టు అంజనేయ స్వామిని దర్శించుకున్న అడిషనల్ ఎస్పీ

**మల్యాల జూన్ 15 (జనంసాక్షి)**




తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ కొండగట్టు ఆంజనేయస్వామిని సోమవారం జిల్లా అడిషనల్ ఎస్పీ చేతన్ నితిన్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ అధికారులు అర్చకులు వారికి ఘనత స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధాన అర్చకులు రామకృష్ణ అడిషనల్ ఎస్పీని శేషవస్త్రంతో సత్కరించి స్వామివారి ప్రసాదాన్ని అందజేసి ఆశీర్వ దించారు. కార్యక్రమంలో టెంపుల్ ఇన్స్పెక్టర్ చెక్కిళ్ళ అశోక్, ఏఎస్సై శ్రీనివాస్ లు ఉన్నారు.

## నేడు జరగబోయే బిఆర్ఎస్ విస్తృత సమావేశాన్ని విజయవంతం చేయండి..

**మాజీ జడ్పీటీసీ మాడుగుల రవీందర్ రెడ్డి**

**గన్నేరువరం, జూన్ 15 (జనంసాక్షి):**



ఈనెల 16న మంగళవారం ఉదయం 10 గంటలకు మానకొండూర్ నియోజవర్గం అలుగునూరులోని లక్ష్మి నరసింహ గార్డెన్లో జరగనున్న మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ సభ్యత్వ నమోదు డిజిటల్,సర్ అవగాహన పైన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు హాజరవుతారని గన్నేరువరం మండలంలోని ప్రజా ప్రతినిధులు, బూత్ ఏజెంటులు అందరూ తప్పకుండా పాల్గొని విజయవంతం చేయాలని మాజీ జడ్పీటీసీ మాడుగుల రవీందర్ రెడ్డి కోరారు.

## వాహనాలు తనిఖీ చేసిన కథలాపూర్ పోలీస్

**కథలాపూర్ జూన్ 15 (జనం సాక్షి)**
కథలాపూర్ మండలంలోని భూషణరావుపేట గ్రామంలో సోమవారం రోజున డ్రంకెన్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పలువురికి లైసెన్స్ మరియు మద్యం సేవించి వచ్చిన వారికి జరిమానా విధించడం జరిగింది హెల్మెట్ లేని వారికి సూచనలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్ఐ రవి కిరణ్ మరియు కానిస్టేబుల్ పాల్గొనడం జరిగింది.





## పాఠశాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి..

**జెడ్పీహెచ్ఎస్‌ను పరిశీలించిన సర్పంచ్**

**రామగిరి జనంసాక్షి 02:** కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమైన తొలి రోజు రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గ్రామ సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి సందర్శించారు. పాఠశాల ప్రాంగణాన్ని స్వయంగా పరిశీలించి విద్యార్థులకు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించే దిశగా చర్యలు చేపట్టారు. గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి పాఠశాల ఆవరణ, పరిసర ప్రాంతాలను పూర్తిగా శుభ్రం చేయించి, చెత్తా చెదారాన్ని తొలగించారు. విద్యార్థులు తొలి రోజు నుంచే స్వచ్ఛమైన వాతావరణంలో విద్యాభ్యాసం కొనసాగించేలా ప్రత్యేక శ్రద్ధ చూపారు. అనంతరం పాఠశా లలో విద్యార్థులకు అందుతున్న మౌలిక సదుపాయాలను సర్పంచ్ పరిశీలించారు. ముఖ్యంగా తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల నిర్వహణ, పరిశుభ్రత పరిస్థితులను తెలుసుకుని అవసరమైన సూచనలు చేశారు. విద్యార్థుల ఆరోగ్యం, సంక్షేమానికి సంబంధించిన అంశాలపై పాఠశాల సిబ్బందితో చర్చించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం గ్రామపంచాయతీ బాధ్యత అని అన్నారు. పాఠశాల అభివృద్ధికి గ్రామపంచాయతీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.

## ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా రక్తదాన ప్రోత్సహికుడికి రాష్ట్ర గవర్నర్ అవార్డు :కలెక్టర్ అభినందనలు

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 15 జనంసాక్షి :**



ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని లోక్ భవన్ లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల గారిచే ప్రదానం చేసిన వ్యక్తిగత అత్యధిక రక్తదాన ప్రోత్సహికుడు అవార్డును రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ కార్యదర్శి ప్రశాంత్ అందుకున్నారు. రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు లోక రమణ రెడ్డి తరఫున ఈ అవార్డును ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ,ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, నిజామాబాద్ జిల్లా శాఖ అధ్యక్షులు ఇలా త్రిపాఠి అవార్డు గ్రహీత ప్రశాంత్‌ను అభినందించారు. జిల్లాలో తలసేమియా బాధిత చిన్నారులకు నిరంతరాయంగా రక్తం అందుబాటులో ఉండేందుకు వివిధ సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు క్రమం తప్పకుండా రక్తదాన శిబిరాలను నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. రక్తదానం ద్వారా అనేక ప్రాణాలను కాపాడవచ్చని, సమాజంలో ప్రతి ఒక్కరూ రక్తదానం పట్ల అవగాహన పెంపొందించుకోవాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి సాయాగౌడ్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ బుస్స ఆంజనేయులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోట రాజశేఖర్, జిల్లా కోశాధికారి కరిపే రవీందర్, జిల్లా కార్యదర్శి గోక అరుణ్ బాబు, మోపాల్ మండల చైర్మన్ వెంకటేశ్వర్లు, పి.ఆర్.ఓ బొద్దుల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ టాలెంట్ హంట్ పోస్టర్ ఆవిష్కరించిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు

పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం ద్వారా రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం పట్ల నిబద్ధత కలిగిన ప్రతిభావంతులను గుర్తించి ప్రోత్సహించేందుకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తోంది. స్పోక్స్ పర్సన్, రీసెర్చ్ కోఆర్డినేటర్, పబ్లిసిటీ కోఆర్డినేటర్ వంటి విభాగాలకు అర్హులైన అభ్యర్థులను ఆహ్వానిస్తోంది. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మీడియా కమ్యూనికేషన్స్ నేషనల్ టాలెంట్ హంట్ కోఆర్డినేటర్ కమ్మగోని చౌదరి గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్తమ పాత్రికేయ పురస్కార గ్రహీత బాసెట్టి హరీష్‌కు ఘన సన్మానం

**మెట్‌పల్లి, జూన్ 15(జనంసాక్షి)**
ఇటీవల శ్రీకాళహస్తిలో తెలుగు జాతీయ సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉత్తమ పాత్రికేయ పురస్కారం అందుకున్న ప్రముఖ జర్నలిస్ట్ బాసెట్టి హరీష్‌ను యూత్ కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు పెంట ప్రణయ్, ఎన్ఎస్‌యూఐ పట్టణ అధ్యక్షుడు షేర్ భరత్, ఫిషర్‌మెన్ జిల్లా కమిటీ అధ్యక్షుడు పల్లికొండ ప్రవీణ్, గడప విమల్, జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు ఏశమేని గణేష్ తదితరులు హరీష్‌కు పూలమాలలు, శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. నాయకులు మాట్లాడుతూ జర్నలిజం రంగంలో బాసెట్టి హరీష్ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో ఆయన చూపుతున్న నిబద్ధత ఆదర్శనీయమని కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని ప్రతిష్టాత్మక పురస్కారాలు



అందుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.